విస్తారా విమానంలో సాంకేతికలోపం

- 20 నిమిషాలు గాల్లోనే చక్కర్లు కొట్టిన పైలట్
- మరో విమానంలో ప్రయాణికుల తరలింపు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ) : శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గురువారం సాయంత్రం టేకాఫ్ అయిన UK-880 విస్తారా విమానంలో టెక్నికల్ సమస్య తలెత్తింది. దీంతో పైలట్ 20 నిమిషాలపాటు గాల్లోనే చక్కర్లు కొట్టాడు. సాంకేతికలోపంతో అప్రమత్తమైన పైలట్ తిరిగి శంషాబాద్‌లోనే విమానాన్ని ల్యాండ్ చేశాడు. ఫ్లైట్‌లో 180 మంది ప్రయాణికులు ఉన్నారని, మెయింటనెన్స్ కారణంగానే అత్యవసర ల్యాండ్ అయినట్టు విస్తారా యాజమాన్యం ప్రకటించింది. ప్రయాణికులను వేరే ఫ్లైట్‌లో ఢిల్లీకి తరలించారు.

ఉత్కంఠ రేకెత్తించిన ఎయిర్ ఇండియా

తిరుచ్చిలో సురక్షిత ల్యాండింగ్

చెన్నై, అక్టోబర్ 11: తమిళనాడులోని తిరుచ్చిలో ఓ ఎయిర్ ఇండియా విమానం ఉత్కంఠకు గురి చేసింది. తిరుచ్చి నుంచి షార్జాకు వెళ్లేందుకు 141 మంది ప్రయాణికులతో శుక్రవారం సాయంత్రం 5.45కు బయలుదేరిన బోయింగ్ 737 విమానంలో కొద్దిసేపటికే హైడ్రాలిక్ వ్యవస్థలో సాంకేతిక లోపం ఏర్పడింది. దీంతో విమానాన్ని తిరిగి తిరుచ్చి ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ చేయాలని నిర్ణయించారు. అయితే ల్యాండింగ్ గేర్ పనిచేయకపోవచ్చునని భావించి ఇంధనం ఖాళీ కోసం విమానాన్ని రెండు గంటలపాటు గాలిలో చక్కర్లు కొట్టించారు. తర్వాత బెల్లీ ల్యాండింగ్ చేయించాలని నిర్ణయించగా ల్యాండింగ్ గేర్ పనిచేయడంతో రాత్రి 8.15 గంటలకు విమానం సురక్షితంగా తిరుచ్చి ఎయిర్‌పోర్ట్‌లోనే ల్యాండ్ అయ్యింది.

సోయా రైతుకు సర్కారు టోపీ!

- కేంద్రం కోటాలో కొనుగోలుకు మార్క్‌ఫెడ్ నిర్ణయం
- ఉత్పత్తి అంచనా 2.60 లక్షల టన్నులు..
- కొనుగోలుకు 56వేల టన్నులే అనుమతి
- మిగిలిన పంటపై చేతులెత్తేసిన రాష్ట్ర ప్రభుత్వం
- మ్యానిఫెస్టోలో ప్రకటించిన బోనస్ కూడా బోగస్సే
- పైగా పంట కొనుగోలుకు క్యాప్ నిబంధనలు
- ప్రభుత్వ నిర్ణయంపై సోయారైతుల ఆగ్రహం

ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు వచ్చిన సోయాబీన్

హైదరాబాద్/ఆదిలాబాద్, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ): మార్కెట్లో సోయాబీన్ ధర భారీగా పడిపోయింది. మద్దతు ధర క్వింటాలుకు రూ. 4892 ఉండగా మార్కెట్లో కేవలం రూ. 3500 నుంచి రూ. 4వేల లోపే ధర పలుకుతున్నది. ఎన్నికల సమయంలో పంట మద్దతు ధరకు అదనంగా రూ.450 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు బోనస్ సంగతి దేవుడెరుగు కనీసం మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కూడా వెనకంజ వేస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కేంద్రం కోటాలోనే కొనుగోళ్లు...

సోయాబీన్ ధరలు పడిపోవడంతో పంట కొనుగోలుకు కేంద్రం అంగీకరించింది. కేంద్ర నిబంధనల ప్రకారం మొత్తం ఉత్పత్తిలో 25శాతం అనగా 56,550 టన్నుల సోయాబీన్ కొనుగోలుకు ఆదేశించింది. పంట కొనుగోలుకు మార్క్‌ఫెడ్ మొత్తం 37 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం అధికారులు 13 కేంద్రాలు ప్రారంభించి 50 టన్నుల సోయాబీన్ కొనుగోలు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 4 లక్షల ఎకరాల్లో సోయాబీన్ పంట సాగు కాగా 2.60 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. కేంద్ర ప్రభుత్వం 56వేల టన్నులు మాత్రమే కొనుగోలుకు ఆదేశించింది. అంటే మిగిలిన 2.04 లక్షల టన్నుల పంటను ఎవరు కొనుగోలు చేయాలనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. వాస్తవానికి మిగిలిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి. కానీ ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు.

బోనస్ హామీ... బోగసేనా ?

ఎన్నికలకు ముందు సోయాబీన్ పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచింది. నిరుడు మద్దతు ధర రూ. 3950 ఉండగా కాంగ్రెస్ పార్టీ రూ. 4400(రూ. 450 లేదా 11 శాతం బోనస్) లకు కొనుగోలు చేస్తామని ప్రకటించింది. ఈ లెక్కన ప్రస్తుతం సోయాబీన్ మద్దతు ధర రూ. 4892గా ఉండగా అదనంగా రూ. 450 బోనస్ కలిపి రూ. 5342కు కొనుగోలు చేయాలి. ఒకవేళ శాతం ప్రకారం లెక్కిస్తే రూ. 5430 ధరకు కొనుగోలు చేయాలి. కానీ ప్రభుత్వం ఏ ధరకూ కొనుగోలు చేయడం లేదు. అంతేగాక అసలే ధర లేక ఇబ్బంది పడుతున్న రైతులపై ప్రభుత్వం పిడుగు వేసింది. ఎకరాకు 6.52 క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ క్యాప్ నిబంధనపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి కోతలు, క్యాప్ పెట్టకుండా మొత్తం పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

రూ.22 వేలు నష్టం..

నేను ఆరెకరాల్లో సోయా సాగు చేశా. ఎకరాకు 10 క్వింటాళ్లకు పైగా వచ్చింది. ఆరెకరాల్లో 65 క్వింటాళ్ల పంట తీశా. ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు సోయాను అమ్మకానికి తీసుకొచ్చా. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎకరాకు ఆరున్నర క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటామని కొనుగోలు కేంద్రం సిబ్బంది అంటున్నారు. ఈ లెక్కన నేను 40 క్వింటాళ్ల పంటను మాత్రమే విక్రయించే అవకాశం ఉంది. మిగిలిన ఉత్పత్తులను ప్రైవేటు వ్యాపారులకు అమ్మాలి. సర్కారు నిర్ణయంతో రూ.22 వేలు నష్టపోవాల్సి వస్తున్నది.

- రాము, ఖోడద్, తలమడుగు

15 క్వింటాళ్లు మిగులుతుంది

నాలుగెకరాల్లో సోయా వేశా. 40 క్వింటాళ్ల పంటను ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు తీసుకొచ్చా. ఇక్కడ ఎకరానికి ఆరున్నర క్వింటాళ్లు మాత్ర మే కొంటామని అంటున్నారు. ఈ లెక్కన ఇంకా 15 క్వింటాళ్లు మిగులుతుంది. ప్రైవేటు వ్యాపారులకు అమ్మితే రూ.14 వేల నష్టం వస్తుంది. మార్కెటింగ్ సిబ్బంది 13 శాతం తేమ ఉన్నా పంటను తీసుకోవడం లేదు.

- తిరుమలేశ్, తంతోలి, ఆదిలాబాద్ రూరల్ మండలం

చిట్యాల వద్ద మంటల్లో దగ్ధమవుతున్న లారీ

బ్రిడ్జిని ఢీకొట్టిన లారీ.. పేలిన డీజిల్ ట్యాంకు

- మంటలు చెలరేగి దగ్ధం
- జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం

చిట్యాల, అక్టోబర్ 11 : సిమెంటు లారీ బ్రిడ్జిని ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన శుక్రవారం ఉదయం నల్లగొండ జిల్లా చిట్యాలలో 65వ జాతీయ రహదారిపై జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ వైపు నుంచి సిమెంటు లోడ్ లారీ హైదరాబాద్ వైపు వెళ్తున్నది. ఆ లారీ చిట్యాలలోని రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిని దాటిన తర్వాత ఉన్న బ్రిడ్జిని ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ డీజిల్ ట్యాంకు బ్రిడ్జికి తగిలి పేలిపోవటంతో మంటలు చెలరేగి లారీ దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. రోడ్డుపై లారీ దగ్ధం కావడంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దాంతో పోలీసులు ట్రాఫిక్‌ను ఒకే వైపు మళ్లించి, దగ్ధమైన లారీని అడ్డు తొలగించారు. ఈ ఘటనపై ఫిర్యాదు రానందున కేసు నమోదు చేయలేదని ఎస్సై తెలిపారు.

వీఎన్‌ఈఎస్ లైసెన్స్ రద్దు

యాజమాన్యం సందేశాలకు స్పందించొద్దు : మహబూబ్ కాలేజ్

హైదరాబాద్, అక్టోబర్ 11 (నమస్తే తెలంగాణ): వెంకట్ నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ (వీఎన్‌ఈఎస్) లైసెన్సును రద్దు చేసినట్టు మహబూబ్ కాలేజ్(మల్టీ పర్పస్ హైయర్ సెకండరీ స్కూల్ సొసైటీ) శుక్రవారం ప్రకటనలో వెల్లడించింది. స్వామి వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎస్‌వీఐటీ), స్వామి వివేకానంద పీజీ కాలేజ్(ఎస్‌వీపీజీ), బాల్టన్ స్కూల్ వంటి విద్యాసంస్థలు ఇప్పటివరకు వీఎన్‌ఈఎస్ ఆధ్వర్యంలో నడిచాయని, ప్రస్తుతం తమ నియంత్రణలోకి తీసుకున్నట్టు మహబూబ్ కాలేజ్ తెలిపింది. ఈ విషయంపై హైకోర్టును ఆశ్రయించగా అనుకూలంగా తీర్పు వచ్చినట్టు పేర్కొన్నది. వీఎన్‌ఈఎస్ అధ్యక్షుడు డాక్టర్ కేవీకే రావు, ఆయన కుమారుడుకే శ్రీహర్ష శశాంక్, సభ్యుల జోక్యం, బెదిరింపుల కారణంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సి వచ్చినట్టు మహబూబ్ కాలేజ్ తెలిపింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, బోధన, బోధనేతర సిబ్బంది వీఎన్‌ఈఎస్ సభ్యుల నుంచి వచ్చే సందేశాలకు స్పందించొద్దని సూచించింది.

తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ

- అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు

బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజేయుడు

ఎర్రవల్లి చౌరస్తా, అక్టోబర్ 11 : తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ పండుగ బతుకమ్మపండుగ అని అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు పేర్కొన్నారు. మండలంలోని షేక్‌పల్లిలో సర్పంచ్ రవి, మాజీ ఎంపీపీ స్నేహ, బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే విజేయుడు, మాజీ ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి మందజగన్నాథం, హాజరు కాగా ఎంపీపీ స్నేహ ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం బతుకమ్మలను పేర్చి ప్రజాప్రతినిధులు మహిళలు, యువతులు ఆడిపాడారు. అనంతరం ఎమ్మెల్యే, మందజగన్నాథం బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, గ్రామస్తులకు దసరా పండుగా శుభకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ హన్మంతురెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ రంగారెడ్డి, నర్సింహ, నారాయణ, రాఘవేంద్ర, భీమేశ్వర్‌రెడ్డి, ప్రవీణ్, నర్సింహారెడ్డి, వీరబాబు, శంకర్‌నాయుడు, అధికార ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రేమద్దులలో..

పాన్‌గల్, అక్టోబర్ 11 : మండలంలోని రేమద్దుల గ్రో శుక్రవారం బతుకమ్మ సంబురాలు ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు తాము తెచ్చిన బతుకమ్మలను ఒక చోట పేర్చి ఆడిపాడారు. కార్యక్రమంలో ఐద్వా సంఘం జిల్లా అధ్యక్షురాలు సాయిలీల, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

అమరచింత, అక్టోబర్ 11 : బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాజు, భాస్కర్, శ్రీనివాసుయాదవ్, రాకేశ్‌శెట్టి, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల నిరసన

- ఐదు నెలలుగా వేతనాల్లేవని ఆవేదన

రేవులపల్లి మిషన్ భగీరథ ప్రధాన వాటర్ ప్లాంట్ గేట్ వద్ద ధర్నా చేస్తున్న ఆపరేటర్స్, లేబర్స్

ధరూరు, అక్టోబర్ 11 : జీతాలు ఇవ్వకుంటే ఎలా పని చేయాలంటూ మిషన్ భగీరథ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం రేవులపల్లి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు సమీపంలో ఉన్న మిషన్ భగీరథ ప్రధాన వాటర్ ప్లాంట్ గేటు వద్ద నీటిశుద్ధి యంత్రాల ఆపరేటర్స్, లేబర్స్ ధర్నాకు దిగారు. ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు చాలీచాలని వేతనాలు.. ఆపై ఆలస్యం వస్తే తామ కుటుంబాలు ఎలా బతకాలన్నారు. వేతనాలు సార్ అని అడిగితే ఇష్టం ఉంటే పని చేయండి.. లేదంటే వెళ్లిపోండంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోయారు. దీంతో చేసేది లేక ఆందోళనకు దిగినట్లు తెలిపారు. మాకు ఉద్యోగ భద్రతతోపాటు వేతనాలు సకాలంలో చెల్లించేలా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై యువకుడి దాడి

అమరచింత, అక్టోబర్ 11: ఆర్టీసీ డ్రైవర్‌పై యువకుడు దాడిచేసిన ఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. దీంతో డ్రైవర్ నరేశ్ దాడి చేసిన విషయాన్ని గద్వాల డిపో అధికారులకు సమాచారం అందించి అమరచింత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. డ్రైవర్ కథనం మేరకు మ ధ్యాహ్నాం రెండు గంటలకు ఆర్టీసీ బస్సు గద్వాల నుంచి అమరచింతకు రాగా బస్టాండ్ వద్ద చంద్రన్ అనే యువకుడు ఆ త్మకూర్ వెళ్లి తిరిగి వ చ్చేందుకు ఇంత సమయం పడుతుందా అని వాదిస్తూ డ్రైవర్ ను బస్సులో నుంచి కిందకు లాగి దాడి చేశాడన్నారు. దీంతో కుడి చేతికి గాయమైందని డ్రైవర్ వాపోయాడు. దాడి చేసిన చంద్రన్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు.

ప్రయాణికులను దూషించినందుకే నిలదీశా..

గద్వాల నుంచి ఆత్మకూర్‌కు బయలుదేరిన ఆర్టీ సీ బస్సులో పెద్ద చింతరేవుల గ్రామం నుంచి అమరచింతకు తన కుటుంబ సభ్యులు వచ్చారని, అమరచింత కొత్త బస్టాండ్‌లో మహిళలు దిగుతుండగా అలస్యం కావడంతో డ్రైవర్ ఎంత సేపు దిగుతారు.. ఇది ఏమైనా మీ ఇంటి నుంచి తెచ్చుకున్న బస్సు అనుకుంటున్నారా అని దురుసుగా ప్రవర్తించాడు. ప్రయాణికుల్లో తన భార్య ఉండడంతో మహిళలతో దురుసుగా మాట్లాడడం సరికాదని నిలదీయడంతో డ్రైవర్ నరేశ్ మరింత దురుసుగా ప్రవర్తించి దాడికి చేశాడని చంద్రన్ తెలిపారు. అలాగే మహిళలతో దురుసుగా ప్రవర్తించిన డ్రైవర్ నరేశ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లుగా చంద్రన్ తెలిపాడు.

తండాల అభివృద్ధికి కృషి చేస్తా

- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

బతుకమ్మ సంబురాల్లో మాట్లాడుతున్న చిన్నారెడ్డి

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 11 : తండాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కర్నెతండాలో మాజీ ఎంపీపీ కృష్ణానాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మండలం నుంచి ఆయా గ్రామాల నుంచి వచ్చిన బతుకమ్మలను ఆయన తిలకించారు. అనంతరం దూంధాంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే కర్నె తాండ ఎత్తిపోతల పథకం పూర్తిచేసి ముఖ్యమంత్రిని ఆహ్వానించేందుకు కృషి చేస్తానన్నారు. బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళలకు చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాంలాల్‌నాయక్, మాజీ జెడ్పీటీసీ సామ్యానాయక్, మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, నాయకులు రంగారెడ్డి, మన్నెంగౌడ్, రాజేందర్‌రెడ్డి, పీల్యా, రాజు, పీనానాయక్, కృష్ణయ్య, తండావాసులు, గిరిజనులు పాల్గొన్నారు.

పేదలకు విద్యను దూరం చేసే ఆలోచనను మానుకోవాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య

గద్వాల అర్బన్, అక్టోబర్ 11 : యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేయాలనే ఆలోచనను తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు విద్యనందించాలని సంకల్పంతో కేసీఆర్ ప్రభుత్వంలో రాష్ట్రంలో 1,022 గురుకుల పాఠశాలలను అందుబాటులోకి తెచ్చినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 1,022 గురుకుల పాఠశాలను అభివృద్ధి చేయక, మౌలిక వసతులు కల్పించలేక వాటిని ఎత్తివేయాలనే కుట్రపూరిత ఆలోచన చేయడం దుర్మార్గమని, తక్షణమే ఆలోచనను మానుకొని గురుకుల పాఠశాలలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా పేరుతో తీసుకువస్తున్న ఇంటిగ్రెటెడ్ గురుకుల పాఠశాలతో బడుగు బలహీన వర్గాలకు విద్య దూరం అవుతుందన్నారు.

కుక్కలదాడిలో గొర్రెపిల్లలు మృతి

వడ్డేపల్లి, అక్టోబర్ 11 : కుక్కలదాడిలో 60గొర్రెలు మృతి చెందాయని కాపరులు ఆందోళన చేసిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం చిన్న మస్తాన్, పెద్ద సోమన్నలకు చెందిన 60గొర్రెలను కుక్కలు చంపివేశాయి. జూలేకల్ గ్రామ సమీపంలో ఉన్న ఆర్డీఎస్ కాల్వ సమీపంలో ఉన్న ఉత్తర ఫుడ్స్ కంపెనీవారు చనిపోయిన కోళ్ల బయట పడేయటంవల్ల కుక్కలు వాటికి అలవాటు పడి గొర్రె పిల్లలను చంపాయని వారు ఆరోపించారు. న్యాయం చేయాలని కంపెనీ ఎదుట నిరసన తెలిపా రు. మాకేం సంబంధం లేదని కంపెనీవారు అంటున్నారని వారు ఆవేదన వ్యకం చేశారు.

సంధ్య

70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.00,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI THEATRES **విమల్** - బాలానగర్ 8.15AM (64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditiond)

MYTHRI THEATRES **రాజధాని** 70 - బిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,9.30 **రామకృష్ణ** 70 - అబిడ్స్ 2.30,9.15 **తారకరామ** - ఇ.సి.ఐ.ఎల్ **ఇంద్రనాగేంద్ర** - కర్మన్‌ఘాట్

PVR ఆర్.కె - బంజారాహిల్స్	PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి	INOX పత్తంవెక్టెప్ మాల్ - కూకట్‌పల్లి	CCPL - మల్కాజ్‌గిరి	మురళీ పివిఆర్ - చంద్రానగర్	పీవీఆర్ ఎ/సి - కొంపల్లి	జెపి ఎ/సి - చందానగర్
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ఐకాన్ - హైటెక్ సిటీ	INOX అశోక ఎ/సి - వైజంక్షన్	డి.ఎస్.ఎల్. - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	ఎఎఐ ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి	AMR ఎఎంఆర్ - మౌలాలి	మంత్రిమాల్ - అత్తాపూర్	లక్ష్మీనరసింహ - మియాపూర్	ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి	ఎ.జె.ఆర్ - నారపల్లి
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి	PVR PRISM మాల్ - గచ్చిబౌలి	MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్	సుధ ఎ/సి - శాలిబండ	పీవీఆర్ పీవీఆర్ - దిల్‌సుఖ్‌నగర్	పీవీఆర్ ఎ/సి - కొంపల్లి	ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్	MOVIETIME ప్లాజామాల్ - సనత్‌నగర్	పీవీఆర్ పీవీఆర్ - దిల్‌సుఖ్‌నగర్	పీవీఆర్ పీవీఆర్ - విడిఎల్	పీవీఆర్ ఎ/సి - ఉప్పల్	పీవీఆర్ - అమీర్‌పేట్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	INOX జి.ఎస్.ఎమ్ - మల్కాజ్‌గిరి	MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి	పీవీఆర్ పీవీఆర్ - చంద్రానగర్	పీవీఆర్ పీవీఆర్ - చంద్రానగర్	పీవీఆర్ ఎ/సి - శాలిబండ	పీవీఆర్ - మూసారంబాగ్
PVR పివిఆర్ - మూసారంబాగ్	INOX ఎం.పి.మాల్ - కాచిగూడ	Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి				

మరంగల్ జిల్లా
వెంకట్రామా - వరంగల్
పివిఆర్ఎస్2 సినిమాస్ - వరంగల్
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
శాంతి 70 ఎ/సి - ములుపెడ
మోహన్ ఎ/సి - కేసముద్రం

భూపాలపల్లి జిల్లా
కెపిఎస్ - ఖమ్మం
ఎఎంఆర్ విజయభాస్కర - భద్రాచలం
పరమేశ్వరి - కొత్తగూడెం

కరీంనగర్ జిల్లా
వెంకటేశ్వర - కరీంనగర్

ఆర్ఆర్ శ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల

చంద్ర ఎ/సి - ధర్మపురి

నిజామాబాద్ జిల్లా
దేవి 70 - నిజామాబాద్
పివిఆర్ వేణుమాల్ - నిజామాబాద్
పివిఆర్ జీవన్‌రెడ్డి - ఆర్మూర్

ధర్మన్ 70 ఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్స్‌వాడ
పరమేశ్వరి - బిచుకుంద్

మహబూబ్‌నగర్ జిల్లా
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర 70 - వనపర్తి
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట

వెంకటేశ్వర - గద్వాల్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర - నల్గొండ
విట్టోస్ ఎ/సి - మిర్యాలగూడ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట
శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్

అంజిరెడ్డి ఎ/సి - చౌటుప్పల్

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
యస్‌విపి జెమిని - మంచిర్యాల
వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్

కమల 70 ఎం.ఎం - బైంసా

మెదక్ జిల్లా
రుక్మిణి 70 ఎం - సంగారెడ్డి
శ్రీనివాస - నర్సాపూర్
తిరుమల 70 ఎం - గజ్వేల్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP